
MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 132 | శనివారం 5 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

## పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 5):**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు - మిగతా 2లో

# 2 పెండింగ్ డీఏలను విడుదలకు ఓకే..

## పే--రివిజన్ కమిషన్ నియామకానికీ గ్రీన్ సిగ్నల్..

## ఈహెచ్ఎస్ స్ట్రీమ్ లైన్... 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల

## ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నాం.. ముఖ్యమంత్రి చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 5):**

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే--రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ--వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1--7--2024, 1--1--2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి - మిగతా 2లో

# విద్యాశాఖలో కీలక మార్పులు

- టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ
- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ



**హైదారాబాద్**


విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను - మిగతా 3లో

# టెట్ పాస్ కాలేదు.. టీచర్ ఉద్యోగానికి ఎంపిక

## విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 5):**

కర్నూలు జిల్లా, కౌతాళం మండలం, వల్లూరు ఎంపీపీఎస్ (న్యూ) పాఠశాలలో క్రీడా కోటా కింద ఈడిగ ప్రభాకర్, ఎజ్టీటీ (తెలుగు)గా ఎంపిక, పోస్టింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ మేకు పాఠశాల విద్యాశాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. అందులోని అంశాలు ఇలా ఉన్నాయి.. ఘటన గురించి తెలిసిన వెంటనే శాఖాపరమైన దర్యాప్తును విద్యా శాఖ ప్రారంభించింది. ఉన్నతాధికారులు విచారణ ప్రక్రియను పరిశీలిస్తున్నారు. కర్నూలు డీఈఓ విచారణను ప్రారంభించి, సమగ్ర పరిశీలన కోసం సంబంధిత రికార్డులను, వెరిఫికేషన్ ఫైళ్లను తెప్పించారు. విచారణ నివేదిక అందగానే, రిక్రూట్మెంట్, సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మెగా డీఎస్సీ --2025 నియామక ప్రక్రియలో సంపూర్ణ పారదర్శకత, ప్రతిభ ఆధారిత ఎంపిక, విధానాన్నిఅవలంభించామని పాఠశాల విద్యాశాఖ పునరుద్ఘాటిస్తోంది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు.




# స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

- మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం
- ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా



**అమరావతి**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గు డివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధి నేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి త ప్పించుకునే నాయకుడు కాదని- మిగతా 3లో

# గిరిజనుల ఆరోగ్యానికి భరోసా!

## -- వైజాగ్ లోని ఓఏ కేంద్రంగా పరీక్షలు, చికిత్స ఉచితం

(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 5): గిరిజనుల ఆరోగ్యానికి మరింత భరోసా పెరిగింది. గిరిజన ప్రాంతాల్లో తలసేమియా, సికిల్‌సెల్ వంటి జన్యుపరమైన రక్త రుగ్మతలను ముందస్తుగా గుర్తించి, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలోని కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ (సీఓసీ) ల్యాబ్ ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మేలో ప్రారంభమైన ఈ కేంద్రం ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రాంతీయ నిర్ధారణ కేంద్రంగా సేవలందిస్తోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దష్టితో గిరిజన ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలను చేరువ చేస్తున్నారు. ఈ క్రమంలో కేజీహెచ్ లో ఉన్న కేంద్రంలో ఇటీవల వరకు 121 రక్త నమూనాలను పరీక్షించగా, 94 నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు గుర్తించారు. పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను ఉచితంగా అందిస్తున్నారు. పరీక్షల్లో 33 మందిలో సికిల్‌సెల్ ట్రైట్ (హెచ్‌బీఏఎస్) క్యారియర్ స్థితి, 23 మందిలో హోమోజైగస్ సికిల్‌సెల్ వ్యాధి (హెచ్‌బీఎస్ఎస్) గుర్తించారు. మరో 10 మందిలో తలసేమియా ట్రైట్, ఆరుగురిలో తలసేమియా మేజర్, మరో ఆరుగురిలో సికిల్‌సెల్--తలసేమియా కలయిక ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇద్దరిలో హెచ్‌బీడీ, హెచ్‌బీసీ, హెచ్‌బీఈ వంటి అరుదైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు బయటపడ్డాయి. కేజీహెచ్‌తో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రత్యేక గిరిజన ఆరోగ్య కేంద్రాల నుంచి రక్త నమూనాలు ఇక్కడికి వస్తున్నాయి. జాతీయ సికిల్‌సెల్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ కేంద్రాలు, పరిధి వైద్య కేంద్రాల నుంచి సేకరించే స్క్రీనింగ్ నమూనాలను




కూడా ఇక్కడ పరీక్షిస్తున్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే నమూనాల నాణ్యత దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రక్త నమూనాలను ఈడీటీఏ ట్యూబుల్లో సేకరించి, అవసరమైన వివరాలతో పాటు భద్రపరుస్తున్నారు. ఫీల్డ్ కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల నుంచి నమూనాలను 2 నుంచి 8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో కోల్డ్ బాక్సుల్లో తరలిస్తున్నారు. ల్యాబ్‌కు చేరిన తర్వాత రోగి వివరాలు, నమూనా పరిమాణం, ఉష్ణోగ్రత రికార్డులు, నమూనా నాణ్యతను పరిశీలించిన అనంతరమే పరీక్షలు నిర్వహిస్తున్నారు. వ్యాధి నిర్ధారణతో సేవలు ముగియడం లేదు. కేజీహెచ్‌లోని వివిధ విభాగాల సమన్వయంతో రోగులకు చికిత్స, దీర్ఘకాలిక వైద్య పర్యవేక్షణ అందిస్తున్నారు. బాలల విభాగం సికిల్‌సెల్ వ్యాధి, తలసేమియా మేజర్‌తో బాధపడుతున్న చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తోంది. అవసరాన్ని బట్టి ప్రత్యేక రక్త మార్పిడులు, హైడ్రాక్సీయూరియా, ఫోలిక్ యాసిడ్ వంటి చికిత్సలు, సంబంధిత టీకాలపై పర్యవేక్షణ చేస్తున్నారు. నివేదిక ప్రకారం జూన్‌లో ఆరుగురు యాక్టివ్ కేసులను, జూలై--ఆగస్టులో ఇప్పటివరకు ముగ్గురు యాక్టివ్ కేసులను బాలల విభాగం నిర్వహించింది.

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

-మొదటిపేజీ తరువాయి

లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 2 పెండింగ్ డీఏలను విడుదలకు ఓకే..

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం. గత పాలకులు ఉద్యోగులను దగ్గరకే రానీయలేదు. రివర్స్ పీఆర్సీ ఇచ్చారు... అలాంటి పరిస్థితులు ఉద్యోగులు మరిచిపోవద్దు. గత ప్రభుత్వం రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను కూడా పెండింగులో పెట్టింది. ఉద్యోగులను అవమానించేలా వాలంటరీలతో కరపత్రాలు పంపిణీ చేయించారు.. హోర్డింగులు పెట్టించారు... పేపర్లో ప్రకటనలు ఇచ్చారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మధ్యవర్తులతోనే మాట్లాడే పరిస్థితి నాడు ఉండేది. సమస్యల పరిష్కారం కోసం నాటి సీఎం కాళ్లు పట్టుకోవాలని అప్పుడు మంత్రులుగా ఉన్న వారు కామెంట్లు చేశారు... అవమానించారు. మంచికి చెడుకు ఉన్న వ్యత్యాసాన్ని ఉద్యోగులందరూ గుర్తించాలి. మేం ఉద్యోగులను గౌరవిస్తున్నాం... సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నాం. రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడకూడదని వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సానుకూలంగా ఉంటాం. ఆర్థిక వెసులుబాటు ఉంటే ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. 2014లో నాడు విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేశాం. విభజనకు వ్యతిరేకంగా పోరాడింది ఉద్యోగులే. వారిని గౌరవించాలని.. ఇబ్బందులు వస్తాయని తెలిసినా... 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల గురించి.. యూనియన్ల కోసం పని చేస్తారు. నేను రాష్ట్రం కోసం... ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేఆర్ఎంబీ ఆదేశాలు

## తెలంగాణకు గొడ్డలిపెట్టు..

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేయాలని జారీ చేసిన ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కోలుకోలేని గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి, నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. ఎల్‌నినో పేరు చెప్పి కేఆర్ఎంబీ తెలంగాణ హక్కులను కాలరాస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోరుమెదపకపోవడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ నిబంధనల ప్రకారం, ఏ హక్కుతో వెలిగొండ ప్రాజెక్టుకు చట్టవిరుద్ధంగా నీటిని తరలిస్తోందో చెప్పాలని నిలదీసిన కేటీఆర్, ఏపీ నీటి దోపిడీ బోర్డు కళ్లకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

అక్కడ ఏపీ ప్రభుత్వం తన రాష్ట్ర ప్రయోజనాల కోసం దర్జాగా వెలిగొండకు నీటిని తరలిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని రేవంత్ సర్కార్ మాత్రం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను మూసివేసి ఏపీకి సహకరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన అసమర్థ పాలనతో శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాలువ, కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకాల కింద రైతుల పొలాలు ఎండిపోవడమే కాకుండా, బోర్ల కింద వ్యవసాయం చేసే రైతులకు కరెంట్ అందక తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం

## యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5** ధర్మవరం ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో భారత మొట్టమొదటి రాష్ట్ర పతి, ఉపధ్యాయుడు అయిన ఐతీ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు లకు సత్కారం చేయుటకు మన ఎశీబతీం ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కొత్త పేట ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువులు శ్రీ నబిరసూల్ సార్ మరియు కృష్ణయ్య సార్ గార్లకు మన సభ్యులు చే ఘనంగా సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు శ్రీ షీలా నాగేంద్ర గారు కార్యదర్శి శ్రీ రేనాటి జయరాం గారు శ్రీ చాంద్ బాషా సార్, శ్రీ పోలా ప్రభాకర్,శ్రీ ఎని శ్రీనివాసులు, నామాల శ్రీనివాసులు, శ్రీ చౌటిపల్లి రాధాకృష్ణ, శ్రీ కేతా లోకేష్, శ్రీ సుంకు సుకుమార్, ఐతీ సికిందర్, శ్రీఊషి ఐశీ శ్రీ కోటేశ్వర రావు, శ్రీ సత్రసాల మల్లి కార్జున, శ్రీ భీమిశెట్టి కృష్ణ మూర్తి డా బివి సుబ్బారావు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొని పై కార్యక్రమం విజవంతం చేశారు

## ఉత్తమ విద్యా విలువలు నేర్పించే గురువులు అందరికీ ఆదర్శం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5** ధర్మవరం పట్టణం కొత్తపేటలో ఉన్న శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఈ రోజు అనగా (5/9/2026) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మన పాఠశాల కరెస్పాండంట్ ఎస్. చాంద్ బాషా గారు మాట్లాడుతూఉత్తమ విద్యా విలువలు నేర్పించే గురువులు అందరికీ ఆదర్శం అని ఈ దేశానికీ గురువు శిష్యునికి విద్యను నేర్పించి శిష్యుడు ఎదుగుతూ ఉంటే ఆనందిస్తూ గొప్పగా సమాజంలో గౌరవంగా బ్రతుకుతాడు అని చెప్పారు. గురువు శిష్యునికి విధ్యా దానం చేస్తాడు ఇది తరగని సంపద అని ప్రధానోపాధ్యాయులు పి. పి. నాగ భూషణం చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయ్యిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గురువులకు సన్మానం చేసిన శ్రీ నివాస డిగ్రీ కళాశాల బృందం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని లిశ్రీనివాస జూనియర్ డిగ్రీ కళాశాలలోలి నేడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో తనకు ఇంగ్లీష్ బోధించిన లిపుష్పవన్ రెడ్డి సార్‌లి గారిని, డిగ్రీ కళాశాలలో తనకు విద్యాబోధన చేసిన లిముసలరెడ్డి సార్‌లి గారిని వారి పూర్వ విద్యార్థి లిబండి శివలి సన్మానించారు. తన విద్యాభివృద్ధికి మార్గనిర్దేశం చేసి, జ్ఞానాన్ని అందించిన గురువులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సత్కరించడం తనకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని బండి శివ తెలిపారు.తన జీవితంలో గురువులు అందించిన విద్య, క్రమశిక్షణ, విలువలు ఎప్పటికీ మరువలేనివని, వారు చూపిన మార్గం తన భవిష్యత్తుకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. గురువులు నేర్పిన పాఠాలు పుస్తకాలకే పరిమితం కావు... అవి జీవితాంతం మనకు మార్గదర్శకాలు. ఈ సందర్భంగా తనకు విద్యాబోధన చేసిన గురువులకు బండి శివ హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఐటిఐలో 5వ విడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 5 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ సంబంధించి ఐటిఐ లో 5వ విడత కౌన్సిలింగ్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉరవకొండ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.రామారావు పేర్కొన్నారు.ఆన్ లైన్ ద్వారా ఉరవకొండలో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థలో 2026 విద్యా సంవత్సరము నకు సంబంధించి 4వ విడతలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం వివిధ ట్రేడ్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ వెబ్ సైట్‌లో సెప్టెంబర్ 07 1.00 గంటలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. అప్లై చేసిన ప్రతి ఒక్క విద్యార్థి 07 వ,తేదీ2.00 గంటలలోపు ప్రభుత్వ ఐ.టి.ఐ.ఊరవకొండ నందు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తప్పక చేయించుకోవలెను. కౌన్సిలింగ్ షెడ్యూలు తేదీ: 07 మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత ప్రభుత్వ ఐ.టి.ఐ. ఉరవకొండ , గాంధీ చౌక్ నందు గల భవనములో అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమగునని వెరిఫికేషన్ పూర్తి అయిన విద్యార్థులు మాత్రమే ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ కి హాజరు కావాలని ప్రిన్సిపాల్ యం. రామారావు తెలిపారు వివరాలకు కొరకు ఈ నెంబర్లు 9985146746. 8106275719 సంప్రదించాలని తెలిపారు.

## అనంత జిల్లాలోఈనెల 8, 9వ తేదీల్లో షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి

**: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 05 :** ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు జిల్లాకు వస్తున్నారన్నారు. ఈనెల 8వ తేదీన రాత్రి షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్, సభ్యులు అనంతపురములోని ఆర్‌డబి గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి బస చేస్తారు. ఈనెల 9వ తేదీన ఉదయం 08.30 నుండి ఉదయం 09.30 గంటల వరకు గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు మరియు గిరిజనులతో అర్జీలను స్వీకరిస్తారు. ఉదయం 09.30 గంటలకు ఆర్‌డబి గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి 09:45 గంటలకు అనంతపురం నగరంలోని ఏకలవ్య విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడ 10 గంటల వరకు ఏకలవ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించడం చేస్తారు. ఉదయం 10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 10:45 గంటలకు పామిడి మండలం పాలెం తండా రోడ్డుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు పామిడి మండలం, పాలెం తాండా గిరిజన ప్రజలతో సంభాషణ మరియు సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పామిడి మండలం, పాలెం తాండా నుంచి బయలుదేరి అనంతపురం కలెక్టరేట్ కు చేరుకుంటారు. అనంతపురం కలెక్టరేట్ లో మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో పాటు జిల్లా స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు కలెక్టరేట్ నుంచి బయలుదేరి అనంతపురము ఆర్‌డబి గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు.

## రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ....

**ఎస్సీ, ఎస్టి అత్యాచారాలు నిరోధక చట్టం అమలు**



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 5** సంక్షేమంపై ఈరోజు సీఎం. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెండింగ్ కేసులను ప్రత్యేక కోర్టుల ద్వారా త్వరగా పరిష్కరించాలని, చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా తప్పు చేసిన వారికి శిక్ష పడేలా వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో నమోదవుతున్న కేసులపై ప్రత్యేక అధ్యయనం చేయాలని, బాధితులకు పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ప్రయోజనాలను త్వరగా అందించాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో పెండింగ్‌లో ఉన్న 131 సమావేశాలను కలెక్టర్లు తప్పనిసరిగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, ఆరోగ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని, హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాన్ని పెంచాలని సూచించారు. హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని, 'హరిజన వాడ' పేర్లను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## జూటూరు రమణయ్య కు అనారోగ్యం జనసేన రాష్ట్ర నేత చిలకం మధు పరామర్శ....



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5** ధర్మవరం పట్టణం, శివానగర్‌కు చెందిన జనసేన పార్టీ నాయకులు జూటూరు వెంకి గారి తండ్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య గారు కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధు సూధన రెడ్డి గారు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రమణయ్య గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భద్రావతి సమేత భావన ఋషి విగ్రహ ప్రతిష్ఠ.

## బుద్ధా వెంకన్న ఎంపీ పాల్గొన్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్






**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 5** విజయవాడపద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రావతి సమేత భావన ఋషి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం, సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బుద్ధా వెంకన్న తో కలిసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం, సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల ఆధ్యాత్మిక సందడి మధ్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. పరిమితమైన స్థలంలోనూ ఎంతో చక్కగా, అద్భుతంగా కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ భక్తులకు, సమాజ సభ్యులకు ఉపయోగపడే విధంగా కళ్యాణ మండపాన్ని తీర్చిదిద్దిన పద్మశాలి సంఘం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కళ్యాణ మండపం కేవలం శుభకార్యాలకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా, సామాజిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదికగా నిలవడం సంతోషకరమైన విషయమని ఎంపీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ వేదిక ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.

భద్రావతి సమేత భావన ఋషి విగ్రహాల ప్రతిష్ఠ జరగడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. ఆధ్యాత్మికత, భక్తి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవని ఆయన అన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుకోవడంతో పాటు వాటి గొప్పతనాన్ని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పండుగలు, సంప్రదాయ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు సమాజంలో సానుకూల వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.

సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు విజయవాడ ప్రజలపై, పద్మశాలి సమాజంలోని ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు. పద్మశాలి సంఘం సభ్యులు కేవలం తమ సామాజిక కార్యక్ర మాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీ యమని కేశినేని చిన్ని అన్నారు.సమాజంలో ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, మహిళలకు ప్రోత్సాహం అందించడం వంటి సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, నిర్వాహకులు, వేద పండితులు, భక్తులు, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్ల నుంచి విగ్రహ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు, సీతారాముల కల్యాణ మహోత్సవం వరకు ప్రతి అంశాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో, సమన్వయంతో నిర్వహించిన సంఘ సభ్యుల కృషిని ఆయన అభినందించారు.పద్మశాలి సంఘం సభ్యులందరికీ పేరుపేరునా తన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నానని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగేళ్ల రామచంద్రరావు, జాగు సూరిబాబు, కొల్లి మాణిక్యాలరావు, వానపల్లి త్రిమూర్తులు, పెంట పిల్లి బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు

## 67మంది ఉత్తమ గురువులకు సన్మానం చేసిన కలెక్టర్,ఎమ్మెల్యే, ఎంపీ




**అంకుశం న్యూస్,అనంతపురం, సెప్టెంబర్:5:** గత ఐదేళ్లలో ఉపాధ్యాయులు అవమానాలకు గురైతే వారికి తిరిగి గౌరవాన్ని,గుర్తింపును తెచ్చింది మంత్రి నారా లోకేష్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి,ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు,ఎస్సీ కమిషన్ మెంబర్ వెంకటప్ప,లేబర్ కమిషన్ ఛైర్మన్ రమేష్ నాయుడు, ఆర్జేడీ,డీఈఓ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎమ్మెల్యే,ఎంపీకి ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం 67మంది ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడిగా పని చేసిన చరిత్ర ఆర్ట్స్ కళాశాలకు ఉందన్నారు.అలాంటి చోట గురుపూజోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.ఉపాధ్యాయులంటేనే సమాజంలో ఒక గౌరవం---అంటే అమ్మా నాన్నల తర్వాత ఒక గౌరవం తీసుకొచ్చే వ్యక్తి అని పేర్కొన్నారు.ఐఏఎస్ గానీ,ఒక చిన్న స్టూడెంట్ గానీ,సుప్రీంకోర్టు జడ్జి గానీ,పొలిటీషియన్ గానీ ఎవరైనా ఉపాధ్యాయుడి శిష్యుడేనన్నారు.గత ప్రభుత్వంలో టీచర్స్ కంటే గౌరవం ఉండేది కాదని మద్యం షాపుల ముందు,అలాగే బాత్రూమ్‌ల ముందు నిలబెట్టించి,ఫోటోలు కొట్టి పంపించిన రోజులు ఎవరూ మర్చిపోలేరన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు ఒక గుర్తింపు తీసుకొచ్చారన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు.ఉపాధ్యాయులకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. టీచర్స్ కి,స్టూడెంట్ కి ఒక అనుసంధానంగా,పేరెంట్స్ కి ఒక అనుసంధానంగా మెగా పిటిఎంలు నిర్వహిస్తున్నారన్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కేవలం 148 రోజుల్లోనే భర్తీ చేస్తే వైసీపీ నాయకులు మాత్రం వారిని అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు.వారిని రోడ్డెక్కేలా చేశారన్నారు.గతంలో మధ్యాహ్న భోజనం పాఠశాలల్లోనే ఉండేదని కానీ ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారన్నారు.మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు గత ఏడాది కాలంలో బాగా పని చేసిన కారణంగ ఒక్క అనంతపురం జిల్లాలోనే దాదాపు 4వేల మంది ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారన్నారు.అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గత 30 ఏళ్ల నుంచి కొన్ని పాఠశాలలు కేవలం 7వ తరగతి వరకే ఉండేవని అలాంటి స్కూల్స్ ని మంత్రి నారా లోకేష్ సహకారంతో అప్ గ్రేడ్ చేశామని దాని వలన దాదాపు 84 ఉపాధ్యాయులు అదనంగా వచ్చారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పెన్నోబులేషుడికి వైభవంగా పల్లకి సేవ



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 5 :** ఉరవకొండ మండల పరిధిలోని పెన్నోబలంలో వెలసిన సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం ఆలయ ఈవో సాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో సాయంత్రం పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించిన అర్చకులు సాయంత్రం స్వామివారి శ్రీదేవి,భూదేవి సహిత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని వారి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో విడపనకల్ మండల మాజీ.ఎంపీపీ ప్రతాప్ నాయుడు,ధర్మ కర్తల మండలి సభ్యులు రామకృష్ణ, అర్చకులు,ఆలయ సిబ్బంది పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు సమస్యలు పరిష్కరించండి

### ఏపీ కౌంటర్ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ వెంకటేశులు



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 5 :** రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు బోయ వెంకటేశులు పేర్కొన్నారు.శనివారం ఉరవకొండ మండల పరిధిలోని పెద్ద ముష్టురు గ్రామంలో దేవాలయ భూములు సాగు చేసుకుంటున్న కౌలు రైతుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు గుత్తు వేలాది రూపాయలు చెల్లించి పంటలు సాగు చేస్తే తీవ్రమైన వర్షభావ పరిస్థితులు ఏర్పడడంతో నష్టపోయిన పరిస్థితులు ఉన్నాయన్నారు.ఎల్ నీనో ప్రభావంతో రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులు సాగుచేసిన భూములను ప్రభుత్వం ఖచ్చితంగా ఈ క్రాఫ్ట్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు మంజూరు చేయాలని,అన్నదాత సుఖీభవ పథకం అందించాలని డిమాండ్ చేశారు.సాగు చేసి పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇన్సూరెన్స్ పంపిణీ చేయాలన్నారు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేసి పశువులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రమ్మ ,మండల నాయకులు సుంకన్న,సీనప్ప,నాగవేణి,తిప్పమ్మ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితా పై ప్రత్యేక గ్రామసభ




**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 5** ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితాపై గొల్లపల్లి, మరూరు గ్రామపంచాయతీల్లో శనివారం డిప్యూటీ ఎంపీడీవో అచ్యుతానంద బాబు, పి.ఆర్.జె ఈ కిషోర్ ప్రత్యేక గ్రామసభలను స్థానిక ప్రజలతో కలిసి నిర్వహించారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2026కు సంబంధించి పంచాయతీల్లో ఓటర్ల జాబితా తయారీ, సవరణలు మరియు అభ్యంతరాల స్వీకరణ కోసం ఈ గ్రామ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలోని తమ వివరాలను సరిచూసుకోవాలని, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీఓలు శైలజ, ముక్తేశ్వరి, వీఆర్ఓ సమర, సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్, మేనకాదేవి, సంజీవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మ, కదిరప్ప, నరేష్, డీలర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలు దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

### అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 5** పవిత్ర శ్రావణ మాసం ముగింపు శనివారం పురస్కరించుకుని జిల్లాలోని పలు దేవాలయాల వద్ద భక్తుల రద్దీ అనుగుణంగా ఆయా పోలీసులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ... గుంతకల్లు మండలం కసాపురం ,డి.హీరేహాళ్ మండలం మురడి, ఉరవకొండ మండలం పెన్నహోబిళం, తదితర దేవాలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు జిల్లా వ్యాప్తంగా ఆలయాల వద్దఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ జగదీష్ వివరించారు పుణ్యక్షేత్రాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక లైన్లు, పార్కింగ్ వసతులను పోలీసులతో ప్రత్యేక పర్యవేక్షణ ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని. ఆలయ ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. భక్తులందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయా పోలీసులు జిల్లా ఎస్పీ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ శ్రీ శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,నల్లచెరువు,సెప్టెంబర్:5:** నాలుగవ శ్రావణ శనివారం శుభ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శ్రీశ్రీశ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి,పరిశుభ్రమైన వాతావరణంలో అన్నప్రసాదం అందించారు.భక్తులను కుటుంబ సభ్యులుగా భావించి ఆప్యాయంగా భోజనాలు వడ్డించడం,చక్కటి ఏర్పాట్లు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాలపాటి దిన్నె ఆంజనేయస్వామివారి ఆశీస్సులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పై ఎల్లవేళలా ఉండాలని,ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆర్ట్స్ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పని చేయడం గర్వకారణం.....






**అంకుశం న్యూస్,అనంతపురం, సెప్టెంబర్ : 5** ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం వేడు కలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, టిడిపి జిల్లా అధ్యక్షు డు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్ వెంకటశివుడు యాదవ్ , ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, కలెక్టర్ ఉపాధ్యా యులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మన తెలుగు నేల గర్వించదగ్గ గొప్ప విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనకు గర్వకారణం ఎంత గొప్పవాడైనా ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థే నేను కూడా ఒక విద్యార్థినే నాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువలేను. సర్వేపల్లి రాధాకృష్ణ ఆర్ట్స్ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పని చేయడం గర్వకారణం మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా మార్చడమే మంత్రి నారా లోకేష్ ధ్యేయం ఈ విషయంలో ఉపాధ్యాయులు మరింత చొరవ చూపాలి.విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ సంచలన మార్పులు తీసుకొస్తున్నారు,గతంలో దేశంలోనే దిగువ వరుసలో ఏపీ అక్షరాస్యత రేటు ఉండేది.గతంలో 72.6% ఉన్న అక్షరాస్యత శాతాన్ని 2026నాటికి 82.1% పెంచారు, 2027 నాటికి 100% సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే మంత్రి లోకేష్ లక్ష్యం.ఇప్పుడు గురువులను కేవలం విద్యాబోధనకు మాత్రమే పరిమితం చేశారు,వారికి తగిన గౌరవం కల్పిస్తే.. రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందేలా చేస్తున్నారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ .

# గొర్రెల దొంగల ముఠా గుట్టురట్టు





**ఇద్దరు నిందితుల అరెస్ట్, మరొకరి కోసం గాలింపు**

**రాప్తాడు సీఐ వెంకటేసులు వెల్లడి**

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 5** మండలంలోని లింగనపల్లి గ్రామంలో మందలోని గొర్రెల పిల్లలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తుండగా అడ్డుకోబోయిన వారిపై దాడులకు దిగిన ముఠాను రాప్తాడు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటేసులు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. లింగనపల్లిలో 10 గొర్రె పిల్లలు దొంగతనానికి గురవ్వగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దొంగతనం సమయంలో అడ్డుకోబోయిన గ్రామస్తులతోపాటు, బాధితుడి బంధువుపై నిందితులు రాళ్లతో దాడి చేసి, కత్తులు, రాడ్లతో బెదిరించారన్నారు. అంతేకాకుండా కారుతో తొక్కించి చంపేందుకు యత్నించారన్నారు. బాధితులు అందించిన వాహనం నంబర్, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో నగర పరిధిలోని చంద్రబాబునాయుడు కొట్టాలకు చెందిన సాయి (26), రుద్రంపేట సమీపంలో నివాసముండే చిన్న అలియాస్ రవికుమార్ రెడ్డి ఉన్నారు. సాయిపై గతంలో ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనాలు సహా 4-5 కేసులు ఉన్నాయన్నారు. జల్సాలు, మద్యానికి అలవాటు పడిన వీరు వాహనాల్లో తిరుగుతూ ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారని సీఐ వివరించారు. ఈ కేసులో రామగిరి మండలం పేరూరుకు చెందిన ధన అలియాస్ ధనుంజయ పరారీలో ఉన్నాడని, అతడు బైక్‌పై 'పోలీస్' అని రాసుకొని బెదిరింపులకు పాల్పడేవాడన్నారు. త్వరలోనే అతడిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు. రాత్రిపూట గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండి డయల్ 112, 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాత్రి సమయాల్లో బ్లూకోల్ట్స్, పోలీస్ బీట్ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో గంజాయి, అక్రమ పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని, వ్యసనాలకు అలవాటు పడిన వారికి డి-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇప్పిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా దొంగల ముఠాను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో సత్తా చాటిన ఎస్ఆర్ఐటీ






**78 మంది ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు టీసీఎస్‌లో ఉద్యోగాలు**

**ఆలూరు సాంబశివారెడ్డి**

**అంకుశం న్యూస్ బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 5** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని శ్రీ రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటీ) కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో సత్తా చాటారు. ప్రముఖ గ్లోబల్ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించిన నియామక ప్రక్రియలో కళాశాలకు చెందిన 78 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. టీసీఎస్ నియామక ప్రక్రియలో ప్రైమ్ విభాగం కింద 18 మంది విద్యార్థులు రూ.9.08 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్ఈ నుంచి 7 మంది, సీఎస్ఎం నుంచి 5 మంది, ఈసీఈ నుంచి 4 మంది, ఈఈఈ నుంచి ఇద్దరు ఉన్నారు. అదేవిధంగా డిజిటల్ విభాగం కింద 32 మంది విద్యార్థులు రూ.7.09 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్ఈ నుంచి 13 మంది, సీఎస్ఎం నుంచి 12 మంది, ఈసీఈ నుంచి 7 మంది ఉన్నారు. నింజా విభాగం కింద మరో 28 మంది విద్యార్థులు రూ.3.4 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్ఈ నుంచి 9 మంది, సీఎస్ఎం నుంచి నలుగురు, ఈసీఈ నుంచి ఆరుగురు, ఈఈఈ నుంచి ఏడుగురు, ఎంఈసీ నుంచి ఇద్దరు ఉన్నారు. ఒకే సంస్థలో కళాశాలకు చెందిన 78 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్, ఇంటర్వ్యూ శిక్షణ అందిస్తున్నామని సాంబశివారెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, అధ్యాపకుల కృషి, ప్లేస్‌మెంట్ విభాగం అందించిన ప్రత్యేక శిక్షణతోనే ఈ విజయాన్ని సాధించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ, కళాశాల వైస్ ప్రెసిడెంట్ డా. ఎం. రంజిత్ రెడ్డి, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ విభాగం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా క్రికెట్ అభివృద్ధి లక్ష్యం

**ఆర్డిటి డైరెక్టర్ సాయి కృష్ణ**

**అనంతలో మహిళా క్రికెట్ టాలెంట్ హంట్ ప్రారంభం**









**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 5** అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న మహిళా క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించే కార్యక్రమమే ఆర్డిటి రూరల్ క్రికెట్ హంట్ ఉద్దేశం అని ఆర్డిటి క్రికెట్ డైరెక్టర్ సాయి కృష్ణ అన్నారు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ రూరల్ హంట్ కార్యక్రమం అనంతపురం క్రీడా గ్రామం నందు శనివారం ఉదయం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చ రామలింగారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ సాయి కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎందరో ఉన్నారని వారి అందరిని గుర్తించడం కోసమే ఈ కార్యక్రమం తీసుకున్నామనిఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా క్రికెటర్లందరినీ అభినందిస్తున్నానని సాయి కృష్ణ అన్నారు మూడు దశల్లో ఈ సెలక్షన్ ఎంపికలు జరుగుతాయని ఎంపికైన మహిళా క్రికెటర్లకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 450 మందికి పైగా క్రికెటర్లు పాల్గొనడం శుభపరిణామమని డైరెక్టర్ సాయి కృష్ణ అన్నారు క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇది ఒక నూతన కార్యక్రమమని ఆర్డిటి మంచు ఫెర్రర్ ప్రత్యేక చొరవతో మహిళా క్రికెటర్ అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఇది ఎందరికోస్ఫూర్తిని స్తుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు రాబోవు రోజుల్లో మరిన్ని మహిళా క్రికెట్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆర్డిటి కృషి చేయాలని అందుకోసం క్రికెటర్లందరూ సహకరించాలని మళ్లీ బాలుర క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమంకూడా జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని మహిళా క్రికెటర్ల మాదిరే చిన్నారులు కూడా టాలెంట్ హంట్ కార్యక్రమంలో పాల్గొనాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోఆర్డినేటర్ ప్రవీణ్ యుగంధర్ రెడ్డిక్రికెట్ కోచ్ లు లు వెంకట్ హరినాథ్ రెడ్డి నాయక్ వినయ్ తుల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు సునీత గౌసియా తదితరులు పాల్గొన్నారు సమావేశం అనంతరం మహిళా క్రికెట్ టాలెంట్ హంటులో పాల్గొన్న మహిళా క్రికెటర్లను డైరెక్టర్ సాయి కృష్ణకు మచ్చా రామలింగారెడ్డి పరిచయం చేశారు ఇప్పటికే హిందూపురంలో ప్రారంభమైన మహిళా క్రికెట్ టాలెంట్ హంట్ కదిరి కళ్యాణదుర్గం గుంతకల్ ధర్మవరం అనంతపురం తో మొత్తం ఆరు ప్రాంతాల్లో ఆర్డిటి ఆధ్వర్యంలో టాలెంట్ హంట్ కార్యక్రమం మొదటి విడత ఈరోజుతో ముగిసింది రెండో విడత మళ్ళీ ప్రతిభ ఉన్న మహిళా క్రికెటర్లకు ప్రత్యేక ఎంపిక కార్యక్రమం అనంతపురం ఆర్డిటి మైదానంలో సెప్టెంబర్ నెల చివరి వారంలో నిర్వహించడం జరుగుతుందని డైరెక్టర్ సాయి కృష్ణ తెలిపారు

## శ్రీ శ్రీ శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,నల్లచెరువు,సెప్టెంబర్:5:** నాలుగవ శ్రావణ శనివారం శుభ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శ్రీశ్రీశ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి,పరిశుభ్రమైన వాతావరణంలో అన్నప్రసాదం అందించారు.భక్తులను కుటుంబ సభ్యులుగా భావించి ఆప్యాయంగా భోజనాలు వడ్డించడం,చక్కటి ఏర్పాట్లు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాలపాటి దిన్నె ఆంజనేయస్వామివారి ఆశీస్సులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పై ఎల్లవేళలా ఉండాలని,ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## వేతనాలు మంజూరు చేయాలి

**గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేసిన కార్మికుల ఉద్యమం ఉధృతం**



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 5** సత్యసాయి మంచినీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికుల బకాయి ఉన్న ఐదు నెలల వేతనాలను మంజూరు చేయాలంటూ కార్మికులు గడ్డి తింటూ శనివారం ఉదయం నిరసన వ్యక్తం చేశారు. క్లియర్ వాటర్ పంప్ హౌస్ నందు వేతనాలు మంజూరు చేయాలి కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. పంప్ హౌస్ కేంద్రంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఐదు నెలల నుంచి వేతనాలు లేకపోవడంతో ఇంటి బాడుగ, నిత్యవసర సరుకులు ,విద్యార్థుల ఫీజులు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మన్నారు. పండుగలు వస్తే పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. ప్రభుత్వం వేతనాలు మంజూరు చేసేంతవరకు ఉద్యమాన్ని విరమించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి ప్రకాష్ కుమార్ నాయుడు కుమార్ నాయక్ సాగర్ నరహరి శంకర్ సత్యనారాయణ ఓబులేసు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించండి

**శాసనసభ్యులు సుజనా చౌదరి**



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 5:** స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ముందు పీఠిన నిలవడం ఆదర్శప్రాయం అని శనివారం ఒక ప్రకటనలో ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ ప్రశంసించారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవ శుభాకాంక్షలు సుజనా చౌదరికి తెలియజేశారు. సేవ అంటే కేవలం ఒకరికి సహాయం చేయడం మాత్రమే కాదు, సమాజంలో శాశ్వత మార్పును తీసుకురావడం అని శాసనసభ్యులు సుజనా చౌదరి తమ నిరంతర సేవా కార్యక్రమాల ద్వారా నిరూపిస్తున్నారనీ కొనియాడారు. ఆయన ఆశయాల అడుగుజాడల్లో నడుస్తూ, ఈ ప్రత్యేక రోజున ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి సుజనా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. సుజనా హెల్త్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా అత్యాధునిక వైద్య సేవలు, ఉచిత పరీక్షలతో మొబైల్ ఆసుపత్రులు నేరుగా ప్రజల ఇంటి వద్దకే వస్తున్నాయని ఆకుల శ్రీనివాస్ కొనియాడారు. విద్యాన్నపూర్ణ కార్యక్రమం ద్వారా పేద విద్యార్థుల ఆకలి తీరుస్తూ, వారికి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. విజయదీపం ఙ విద్యా సేవలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత ఎగ్జామ్ కిట్లు, ఉన్నత ఉపాధి అవకాశాల కోసం జ=xూా సంస్థతో కలిసి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. సుజనా మిత్ర క్రింద ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఒక అద్భుతమైన ప్రజా వేదికను నడుపుతున్నారన్నారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక గొప్ప మానవతావాదిగా సుజనా చౌదరి గారు చేస్తున్న ఈ సేవా యజ్ఞంలో భాగస్వామిని కావడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు.ఈ అంతర్జాతీయ చారిటీ డే సందర్భంగా సుజనా చౌదరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి నాయకత్వంలో అందరం కలిసి విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని ఆకుల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన హిందూపురం ఎంపీ



**అంకుశం న్యూస్,పెనుగొండ,సెప్టెంబర్:5:** పెనుకొండ నియోజకవర్గం,పెనుకొండ రూరల్ మండలం,రాంపురం పంచాయతీ సర్పంచ్ సమీప బందువు శ్రీనివాసులు తల్లి జయమ్మ ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులతో కలిసి వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారధి.ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు నాయకులు పాల్గొన్నారు.